e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 16-04-2026 సంపుటి : 1 సంచిక :299 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## ఈ 9 పనులు చేస్తామని

# మాటివ్వండి

**అమ్మ పేరుతో మొక్కలు నాటుదాం.**

వికసిత్ కర్ణాటక కోసం మీరంతా నాకు వాటిపై ప్రమాణం చేయండి. ఈ ప్రమాణాలను శ్రద్ధగా, నిజాయతీగా పాటిస్తే కర్ణాటకతో పాటు దేశ అభివృద్ధీ వేగంగా జరుగుతుంది" అని మోదీ వెల్లడించారు. ప్రధాని అడిగిన హామీలు ఏంటంటే..

నీళ్లను వృథా చేయకుండా పొదుపుగా వాడదాం.
పబ్లిక్ ప్రదేశాల్లో పరిశుభ్రతను పాటిద్దాం
'వోకల్ ఫర్ లోకల్' స్వదేశీయతను చాటి చెబుదాం.
జాతీయ పర్యావరణ రంగాన్ని అభివృద్ధి చేద్దాం.
రసాయనాలు లేకుండా పంట సాగు చేద్దాం.
ఆహారంలో మిల్లెట్స్‌ని భాగం చేసుకుందాం.
నూనె పదార్థాలను పూర్తిగా తగ్గిద్దాం.
ఫిట్‌గా, బరువుని అదుపులో ఉంచుతూ, ప్రకృతికి సేవ చేద్దాం
ఇక, ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా కొన్ని కోట్ల మంది ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యం అందిస్తున్నామని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు.



# డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా ఓటేస్తాం

మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి అనుకూలంగానే ఉందని.. కానీ దానిని తీసుకువచ్చే విధానంపైనే అభ్యంతరాలు ఉన్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు. రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌ను ముడిపెట్టి కేంద్రం రాజకీయ కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగంలోని అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వర్గం తీసుకుంటోందన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణచివేయడానికే కేంద్ర ప్రభుత్వం ఇలా చేస్తోందన్నారు. ఖర్గే నివాసంలో నిర్వహించిన ఇండియా కూటమి నేతల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.



## ఈ నెల 20న సీఎం రేవంత్ కాళేశ్వరం పర్యటన



హైదరాబాద్: ఈ నెల 20న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళేశ్వరంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించనున్నారు. అనంతరం సరస్వతి నది అంత్య పుష్కరాల ఏర్పాట్లపై సమీక్షించనున్నారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొననున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై మంత్రి శ్రీధర్‌బాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# పేదల కడుపు నిండితేనే నిజమైన అభివృద్ధి సీఎం చంద్రబాబు

- 'పేదల కడుపు నిండితేనే నిజమైన అభివృద్ధి అని నేను నమ్ముతాను.
- ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇచ్చి పేదల ఆహారభద్రత పథకానికి నాంది పలికారన్నారు.
- ఇప్పటికే పట్టణాల్లో 204 క్యాంటీన్లు ఉన్నాయన్నారు. త్వరలో మరో 5 క్యాంటీన్లు



'పేదల కడుపు నిండితేనే నిజమైన అభివృద్ధి అని నేను నమ్ముతాను. అందుకే వారి ఆకలి తీర్చడానికి మా ప్రభుత్వం అన్నక్యాంటీన్లు అందుబాటులోకి తెచ్చిందని' ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం పల్నాడు జిల్లా పంచారామ క్షేత్రం అమరావతిలో సీఎం చంద్రబాబు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు.

## AMARAVATI.. ఏపీ రాజధాని పేరుపై సీఎస్ స్పష్టత



అమరావతి: ఏపీ రాజధాని అమరావతి పేరుపై స్పష్టత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. ఇక నుంచి అన్ని అధికారిక నోట్‌లు AMARAVATI పేరుతోనే ఉండాలని స్పష్టం చేశారు. కొందరు AMARAVATI బదులు AMARAVATHI అని రాయడాన్ని తప్పుబట్టారు. అమరావతిని ఇంగ్లీష్‌లో రాసేటప్పుడు చివరిలో Thi కి బదులుగా Ti ఉండాలని తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు,

## కొత్తగా 9 లేదా 10 లోక్‌సభ స్థానాలు!?




## మూడేళ్ల క్రితమే అభిప్రాయం చెప్పాం.. అందులో మార్పు లేదు



## దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే 50శాతం పెంపు

హైదరాబాద్: జనాభా ప్రకారమైతే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే అన్ని రాష్ట్రాల్లో 50 శాతం పెంపు విధానం తెచ్చారని తెలంగాణ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై ఆయన మీడియాతో మాట్లాడారు.



## తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా

# నారా లోకేశ్



అమరావతి: తెదేపా కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్‌ను ప్రకటించింది. తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిటిబ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటించింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, బైరెడ్డి శబరి, రాజేశ్ కిలార్‌లను పార్టీ నియమించింది.ఓ మండల పార్టీ అధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్చార్జికి నేరుగా పొలిట్ బ్యూరోలో చోటు కల్పిస్తూ సంచలన నిర్ణయం. పార్టీ అత్యున్నత స్థాయి కమిటీ పొలిట్ బ్యూరోలో చోటు దక్కించుకున్న గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గుత్తికొండ ధనుంజయ్.

## రానున్న మూడ్రోజులు పెరగనున్న ఉష్ణోగ్రతలు..



## కృష్ణపట్నం పోర్టు విస్తరణ పనులపై మంత్రి బీసీ జనార్దన్ సమీక్ష



నెల్లూరు: నెల్లూరు జిల్లాలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా 'అదానీ కృష్ణపట్నం' పోర్టును పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోర్టు విస్తరణ పనులపై చర్చించారు. కంటెయినర్ టెర్మినల్ పునరుద్ధరణ, మౌలిక సదుపాయాలపై మాట్లాడారు.ఎగుమతి, దిగుమతి సామర్థ్యాలు పెంచే విధంగా పోర్టు విస్తరణ పనులు చేపట్టాలని మంత్రి సూచించారు. పోర్టు కార్యకలాపాలు పెరగడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.

# ఇంటర్ లో రాష్ట్రస్థాయి అత్యుత్తమ ఫలితాలతో మోడరన్ జూనియర్ కాలేజీ విజయభేరి



గాయత్రి వార్తలు:
బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా ఫలితాలలో మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ రాష్ట్రస్థాయి మార్కులు సాధించి సరికొత్త టౌన్ రికార్డ్స్ సృష్టించినట్లు మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ....సెకండ్ ఇయర్ ఎంపీసీ నందు పి.వి.వి.ఎస్.ఎస్. ఎస్. సంజన 990,ఎ.మనోజ్ 989,జి. పూజిత 989,తో పాటు సీనియర్ ఎంపీసీలో 980 మార్కులుపైబడి 15మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. అలాగే సీనియర్ బైపీసీ నందు కె. గీతాశ్రీ 987,ఎ. ఎస్. ఎస్. ఆర్. ప్రసన్న 987 మార్కులు సాధించగా సీనియర్ బైపీసీ నందు 980 మార్కులు పైబడి ముగ్గురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.అలాగే సీనియర్ సీఈసీ నందు ఎం. కామేశ్వరి 974,టి. భువనేశ్వరి 968 సాధించగా 900 పైబడి ఐదుగురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.అలాగే జూనియర్ ఎంపీసీ నందు ఎస్. దీలీప్ శ్రీ వీరవెంకట్ 466,పి. ప్రశాంతి సౌజన్య 465,ఎ.అనిత 465 మార్కులు సాధించగా,జూనియర్ ఎంపీసీ నందు 460 పైబడి 20 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. అలాగే జూనియర్ బైపీసీ నందు కె.వెంకట శ్రీ నిఖిత 444 , ఎన్ సుధ 443 సాధించగా 400 పైబడి 20 మంది విద్యార్థులు సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే జూనియర్ సిఈసీ నందు జె.సీతారత్నం 480, బి రేణుక 478 మార్కులు సాధించగా 450 మార్కులు పైబడి 7 గురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.అలాగే జూనియర్ ఎంఈసీ నందు ఎ.దుర్గారావు 472 మార్కులు సాధించినట్లు రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ ప్రిన్సిపల్ సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ..ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలైన జేఈఈ, ఈఎపీ సెట్,నీట్ పరీక్షలతో పాటు ఐపీఈ మార్కులకు కూడా తమ కాలేజీ నందు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ,,విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించేలా బోధన చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ అత్యుత్తమ మార్కుల పరంపర తమ మోడరన్ జూనియర్ కాలేజీలో ప్రతి విద్యాసంవత్సరం కొనసాగటం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు,ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్, అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి,ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్ శ్రీనివాస్ తో పాటు జూనియర్ కాలేజీ స్టాఫ్ అభినందించారు.

# తమిళనాడు ఎన్నికల ప్రచార కో-అబ్జర్వర్గా వంటెద్దు బాబి



గాయత్రి వార్తలు:
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచార బాధ్యతల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసంఘటిత కార్మిక, ఉద్యోగుల కాంగ్రెస్ (కె కె సి) విభాగానికి చెందిన పలువురు కీలక నేతలను ఎన్నికల ప్రచార కో-అబ్జర్వర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఏపీ కేకేసీ స్టేట్ చైర్మన్ కైపు వెంకట కృష్ణారెడ్డి ఈ మేరకు నియామక పత్రాన్ని విడుదల చేశారు. తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె. సెల్వపెరుంతగైకి పంపిన ఈ జాబితాలో ఐదుగురు ముఖ్య నేతలకు చోటు కల్పించారు. నియమితులైన కో-అబ్జర్వర్లు వీరే: వీర మోహన్ వంటెద్దు వెంకన్నాయుడు (బాబీ) బుడాల జోసెఫ్ ఎస్. ఫైరోజ్ హుస్సేన్ అబ్బాస్ రెహమాన్ ప్రధాన బాధ్యతలు:వీరందరూ తమిళనాడులోని శ్రీపెరంబుదూర్ (29), షోలింగర్ (39), కృష్ణగిరి (53), పొన్నేరి (2) అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికులను సమన్వయం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని చైర్మన్ స్పష్టం చేశారు.

# అన్నార్తుల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్

**- జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**





గాయత్రి వార్తలు:
స్థానిక గోకవరం రోడ్డులో పంచాయతీరాజ్ అధిక గృహం వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ బుధవారం జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు 600 మందికి ఐదు రూపాయల భోజనం టికెట్స్ తీసుకుని వచ్చిన వారందరికీ భోజనం అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు పేదల ఆకలి తీర్చేందుకు తెలుగుదేశం పార్టీ పనిచేస్తుంది అని నిరూపించారని కూడు గుడ్డ నీడ నినాదంతో టిడిపిని ప్రారంభించుకున్నామని 2014 నుండి 2019 వరకు చంద్రబాబు ఐదు రూపాయలకే టిఫిను భోజనం, ఇలా మూడు పూటలా అందించేందుకు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం వాటిని రద్దు చేయడం జరిగిందని అప్పుడు జగ్గంపేటలో టిడిపి నాయకులు కార్యకర్తలు సహకారంతో ఐదు సంవత్సరాల పాటు ప్రతి సోమవారం 500 మందికి ఉచిత భోజనం నిర్వహించామని ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు జగ్గంపేటకు అన్నా క్యాంటీన్ మంజూరు చేయటంతో పేదల ఐదు రూపాయలకే భోజనం దొరుకుతుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్ ఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, కందుల చిట్టిబాబు,జీను మణిబాబు, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, బస్వా వీరబాబు, కోర్పు సాయి తేజ, గెద్దాడ సత్యవేణి, పైడిపాల సూరిబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, దాసరి తమన్న దొర, గాజింగం సత్తిబాబు, తోట రవి, కుంచే రాజా, దేవరపల్లి మూర్తి, పాంద్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, జాస్తి వసంత్, బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, ఉప్పలపాటి బుల్లెబ్బి, కుంచె తాతాజీ, పోలినాటి ధర్మానందకుమారి, కోట సత్యవతి, నకిరెడ్డి సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణయే ఘనతకు మార్గం



గాయత్రి వార్తలు:
విధి నిర్వహణయే ఘనతకు మార్గమని , డాక్టర్ రవికుమార్ ఇందిరా ప్రియదర్శిని అర్బన్ హెల్త్ సెంటర్ లో ఆయన చేసిన సేవలు అమోఘమని వక్తలు కొనియాడారు. డాక్టర్ రవికుమార్ ఇందిరా ప్రియదర్శిని అర్బన్ హెల్త్ సెంటర్లో వైద్యాధికారిగా సేవలందించి క్రోసూరు వైద్యాధికారిగా బదిలీ అయిన సందర్భంగా ఆయనకు బుధవారం గుంటూరు లోని ఇందిరా ప్రియదర్శిని అర్బన్ హెల్త్ సెంటర్లో వైద్య సిబ్బంది ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని క్రోసూరు ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అభిలాషించారు. ఈ సందర్భంగా శాంసన్ వైద్యాధికారి రవికుమార్ ను దుశాలవాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# క్షేత్రస్థాయి పర్యటనలతో ప్రజా సమస్యలు నేరుగా పరిష్కారానికి చర్యలు

**- కమిషనర్ సత్యనారాయణ**



గాయత్రి వార్తలు:
నగర ప్రజలు ఎదుర్కొంటున్న పౌర సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు వార్డు పర్యటనలు ఎంతో దోహదపడుతున్నాయని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. ఈ నేపథ్యంలో కమిషనర్ బుధవారం నగరంలోని 31, 32, 34 డివిజన్లలో అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా మహర్షి బులుసు సాంబమూర్తి బాలిక వికలాంగుల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కమిషనర్, కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న త్రాగునీటి సరఫరాను పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న నీరు శుభ్రంగా, సక్రమంగా ఉందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం రాగంపేట ప్రాంతంలో పర్యటించిన కమిషనర్ సత్యనారాయణకు స్థానిక ప్రజలు శానిటేషన్ నిర్వహణపై పలు ఫిర్యాదులు చేశారు. అలాగే వీధి లైట్లు పనిచేయడం లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన కమిషనర్, వీధి లైట్లు సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని, శానిటేషన్ నిర్వహణను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్షంగా సమాచారం పొందడంతో పాటు సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, ఈఈ కన్నారావు, డిఇ అర్జున్, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడిగానియమితులైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**- శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు**



గాయత్రి వార్తలు:
తెలుగుదేశం పార్టీ అత్యున్నత విభాగమైన పొలిట్ బ్యూరోలోకి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి ఇద్దరికి అవకాశం రాగా అందులో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూను అధిష్టానం నియమించింది. టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు సంబరాలు నిర్వహించి జ్యోతుల నెహ్రూ ను పూలమాలలతోనూ సాలువా లతోను, పూల బుకేల తోనూ ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఆయన సీనియార్టీ కి దక్కిన గౌరవం అని ఈ సందర్భంగా టిడిపి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, కుంచే రాజా, భూపాలపట్నం ప్రసాద్, జాస్తి వసంత్, రేఖ బుల్లి రాజు, దేవరపల్లి మూర్తి, పాంద్రంగి రాంబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, కంచిమర్తి రాఘవ, యల్లమిల్లి సీఎం, మహిళా శక్తి

# వేదాద్రి లిఫ్ట్ స్కీం పనులు పరిశీలించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





గాయత్రి వార్తలు:
ఈరోజు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వేదాద్రి లిఫ్ట్ స్కీం పనులను వేదాద్రి మరియు జయంతిపురం ప్రాంతాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి వివరాలు తెలుసుకున్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ వేదాద్రి లిఫ్ట్ స్కీం ద్వారా డివి ఆర్ బ్రాంచ్ కెనాల్ కింద ఉన్న 38,600 ఎకరాల ఆయకట్టుకు స్థిరీకరణ కల్పించేందుకు వేదాద్రి హెడ్వాటర్ వర్క్స్ వద్ద ఆరు వర్టికల్ టర్బైన్స్ ద్వారా కృష్ణా నది నుండి 386 క్యూసెక్కుల నీటిని లిఫ్ట్ చేసి, 2.4 మీటర్ల వ్యాసం గల ఎంఎస్ పైపుల ద్వారా 14 కిలోమీటర్ల దూరంలో పంపించి, డి వి ఆర్ బ్రాంచ్ కెనాల్ 18వ మైలు వద్ద 210 క్యూసెక్కుల నీటిని విడదల చేయడం జరుగుతుందని, తెలిపారు,ఈ కార్యక్రమంలో ఈఈ విజయ్ కుమార్, మెగా కాంట్రాక్టర్ సతీష్, డీఈ అజిత్, జేఈ రాజేష్ణ, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, బండ్ల జాన్ ప్రకాష్, శివ నాయక్, బండి వంశీ,గుడారు పేరయ్య,కన్నా బుజ్జి బాబు, మూడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.బి

# ఎన్రోల్మెంట్ లో భాగంగా పై తరగతిలో విద్యార్థులు చేర్చిన ఎంఈఓ



గాయత్రి వార్తలు:
పి సి పల్లి మండలంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు బుధవారంఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా మారెళ్ళ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను సందర్శించి ఐదవ తరగతి చదువుతున్న 8 మంది విద్యార్థులను ఆరో తరగతిలో చేర్పించారు. అలాగే అంగన్వాడిలోని ఐదు సంవత్సరాలు నిండిన ముగ్గురు బాల బాలికలను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మారెళ్ళలో చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆర్ శ్రీనివాసులు మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ శ్యాం ప్రసాద్, ఎం మధుబాబు, పి ఆదిలక్ష్మి, సిహెచ్ మాధవరావు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ సాయి జూనియర్ కళాశాల విజయకేతనం





గాయత్రి వార్తలు:
కేంద్రపాలిత ప్రాంతమైన యానం ఇంటర్ ఫలితాలలో శ్రీ సాయి జూనియర్ కళాశాల విజయకేతనం ఎగురవేసింది. బుధవారం వెల్లడించిన ఫలితాలలో ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం లో విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించాలని కళాశాల చైర్మన్ జీవి నాయుడు తెలిపారు. 2025-2026 విద్యా సంవత్సరంలో యానంలో జూనియర్ బైపిసి, జూనియర్ సిఇసి, సీనియర్ ఎంపీసీ, సీనియర్ బైపిసి, సీనియర్ సిఈసి గ్రూపులలో యానం రీజియన్ లో ప్రథమ స్థానం సాధించామన్నారు. జూనియర్ విభాగం నుండి 104 మంది పరీక్షకు హాజరుకాగా 98 మంది ఉత్తీర్ణత 94% సాధించారు. సీనియర్ విభాగం నుండి 67 మంది పరీక్షకు హాజరు కాగ 62 మంది 93% ఉత్తీర్ణత సాధించారన్నారు. రీజియన్ స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను పుదుచ్చేరి పోలీస్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమాండెంట్ రినిష్ చంద్ర, కళాశాల చైర్మన్ జీవి నాయుడు, డైరెక్టర్ ఎం రాంబాస్కర్, కళాశాల ప్రిన్సిపల్ మట్టపర్తి లోవరాజు అధ్యాపక బృందం విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించి అభినందించారు.

# భాదితులను పరామర్శించిన శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్

గాయత్రి వార్తలు:
కదిరి రూరల్ కుమ్మరవాండ్ల పల్లి గ్రామంలో ఒక ఇంట్లో బుధవారం దురదృష్టవశాత్తు సంభవించిన పేలుడులో నలుగురు మృతి చెందడం, ఒకరికి తీవ్రమైన గాయాలవడంతో,27 మందికి స్వల్ప గాయాలు అవ్వడం చాలా దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందేలా ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ . ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.



# పురాతన ఆలయాల అభివృద్ధికి చర్యలు..

**– ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టీకరణ**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి హితవు పలికారు. ఏలూరు నగరంలోని పురాతన దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏలూరు పవర్ పేట లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వాసుదేవ స్వామి వారి దేవస్థానంలో ఒక అడుగు ఎత్తులో గ్రానైట్ వేసే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. వర్షపు నీరు ఆలయ ప్రాంగణంలో నిలిచి ఉండడంతో భక్తులు అసౌకర్యానికి గుర్తించిన ఆలయ అర్చకులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే



దృష్టికి తీసుకువెళ్లగా, భక్తుల సహకారంతో ఆలయ ప్రాంగణాన్ని ఒక అడుగు ఎత్తులో గ్రానైట్ తో ఆధునికరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ పనులు ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఎంతో చరిత్ర ఉన్న శ్రీ వాసుదేవ స్వామి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు మరిన్ని చర్యలు చేపడతామని చెప్పారు. అలాగే ఆలయంలో ఆరు లక్షల రూపాయలతో ధ్వజస్తంభం ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాత మిరియాల వెంకటేశ్వరరావును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తొలుత ఆలయంలో ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు, ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఆలయ ఈవో రామాంజనేయులు, ఆలయ చైర్మన్ జవ్వాజి రామ్ గోపాల్, ప్రధాన అర్చకులు కందుకూరి వేంకట విజయకుమార్, పవర్ పేట శివాలయం చైర్మన్ గంటా బాబ్జి, అర్చకులు కందుకూరి రవికుమార్, డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాకారపు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు నివారణలో అత్యంత అప్రమత్తతతో ఉండాలి

**– జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
విపత్తు నివారణలో అత్యంత అప్రమత్తతతో ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అగ్నిమాపక శాఖ అధికారులకు సూచించారు. అగ్నిమాపక శాఖకు రాష్ట్ర ప్రభుత్వం 2 కోట్ల రూపాయలతో కేటాయించిన ఆధునిక సౌకర్యాలతో కూడిన 3 వాహనాలను, బోట్లు, డ్రాగన్ లైట్స్ వంటి ఆధునిక పరికరాలను స్థానిక కలెక్టరేట్ ఆవరణలో బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్ట నివారణలో రాష్ట్ర విపత్తు నివారణ దళం సేవలు ఎంతో ముఖ్యమన్నారు. ఆ సమయంలో రాష్ట్ర విపత్తు నివారణ దళమైన అగ్నిమాపక శాఖ అధికారులు అత్యంత అప్రమత్తతతో వ్యవహరించి నష్ట నివారణ చర్యలు తీసుకోవలసి ఉందన్నారు. అగ్నిమాపక శాఖ కు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే కార్యక్రమంలో భాగంగా 2 కోట్ల రూపాయల విలువైన 3 అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు, బోట్లు, డ్రాగన్ లైట్స్ వంటి ఆధునిక పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిందన్నారు. అగ్నిమాపక భద్రత వారోత్సవాలను జిల్లాలో ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా అగ్ని ప్రమాదాల నివారణకు, ప్రమాద సమయంలో తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. అగ్నిప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు వంటి విపత్తు సమయంలో ప్రభుత్వం అందించిన ఆధునిక వాహనాలు, పరికరాల సహాయంతో వేగంగా స్పందించి నష్ట నివారణకు



చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖాధికారులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక భద్రత చర్యలపై ముద్రించిన కరపత్రం, పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి రత్నబాబు , సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ లో శారద కళాశాల విద్యార్థికి స్టేట్ ర్యాంక్

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
ఇంటర్ ఫలితాలలో శారద కళాశాల ప్రభంజనం సృష్టించింది. నూజివీడుకు చెందిన శారద కళాశాల విద్యార్థిని పి.లాలిత్య ఇంటర్ బైపీసీ ఫలితాల లో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించి ప్రతిభ చాటింది. బుధవారం విడుదలైన ఫలితాల లో ఆమె



1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకర్ గా నిలిచింది. లాలిత్య సాధించిన ఘనతపై పలువురు విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆమెకు విద్య బోధన చేసిన శారద కళాశాల ఉపాధ్యాయులు కొప్పోలు . శంకర్రావు, రాధికలు లాలిత్యను ప్రత్యేకంగా అభినందించారు. ఈ స్టేట్ ర్యాంక్ సాధించిన కృషి లో ఉపాధ్యాయ,సిబ్బంది ని శారద కళాశాల అధినేత కొప్పోలు శంకర్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో తపస్ విద్యార్థుల విజయభేరి

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
జూనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్ నందు రేణు హాసిని 466/470 మార్కులు, బైపీసీ గ్రూపు నందు 449/455, సీఈసీ గ్రూపు 490/500 ఎం ఇ సి గ్రూప్ 477/500 మార్కు సాధించారని, అలాగే 10 మంది విద్యార్థులు 460 మార్కులకు పైన సాధించారని, మొత్తం ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 234 మందికి 232 మంది పాస్ అయ్యారని చైర్మన్ దాకారపు కృష్ణ తెలియజేశారు.





అలాగే సెకండ్ ఇయర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ గ్రూప్ నందు 987 మార్కులు సాధించారని,బైపిసిలో 982 మార్కులు ఎం.ఈ. సి లో 970 మార్కులు, సీఈసీ గ్రూప్ నందు 921 సాధించారని తెలిపారు. మొత్తం కాలేజీ విద్యార్థుల పాస్ పర్సంటేజ్ 98% అని సెక్రటేరియన్ కరెస్పాండెంట్ గోపాలకృష్ణ తెలియజేశారు.

# సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల జయ ప్రభంజనం

**– ఇంటర్ ఫలితాలలో కళాశాల విద్యార్థుల విజయ కేతనం – 96.8% ఉత్తీర్ణత**

గాయత్రి వార్తలు:
ఆంధ్ర ప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు వారిచే ఈరోజు బుధవారం (ఏప్రిల్ 15) ప్రకటించిన ప్రథమ, ద్వితీయ సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలలో గుంటూరుజిల్లా, మేడికొండూరు మండలం, సిరిపురం గ్రామము లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అత్యద్భుతమైన ఫలితాలను సాధించింది. కళాశాల విద్యార్థిని విద్యార్థులు అద్భుతమైన విజయ దుందుభి సృష్టించారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం కళాశాలకు మంచి పేరును తీసుకొచ్చింది. ఈ విద్యార్థుల ప్రభంజనం వెనుక ఊహించని, కంటికి కనిపించని అధ్యాపకుల కృషి, పట్టుదల, త్యాగానికి ఫలితమే విద్యార్థుల ప్రభంజనానికి అద్దం పడుతుంది. గత కొన్ని సంవత్సరముల నుండి మంచి



సర్వీసు, అనుభవం గల అధ్యాపకులతో విద్యాబోధనలో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యను అందిస్తూ, ప్రత్యేకమైన స్పెషల్ క్లాసులను ఏర్పాటు చేసి ఉత్తమ ఫలితాలకు, విద్యార్థుల భవిష్యత్తుకు కృషి చేసే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ జి. బాల మోహన్ రావు ప్రత్యేక శ్రద్ధ వల్ల ఈ ఫలితాలు వచ్చాయని కళాశాల సిబ్బంది తెలిపారు. 2026 ఫిబ్రవరి 23 నుండి మార్చ్ 24 వరకు జరిగిన పరీక్ష ఫలితాలలో ఈ కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం 65 మంది



విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 56 మంది ఉత్తీర్ణులై 86% సాధించారు. ద్వితీయ సంవత్సరం 63 మంది పరీక్షకు హాజరు కాగా 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 96.8% ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరం లో బై.పి. సి గ్రూపు కు చెందిన కనకరాజు. చాందిని (హాల్ టికెట్ నెంబర్:2614148007) 455 మార్కులకు 416 మార్కుల తో (91%) సాధించి కళాశాల ప్రథమ స్థానం లో నిలిచింది. ద్వితీయ సంవత్సరం లో కనకరాజు.గీతూ సానియా బై.పి. సి గ్రూప్ కు చెందిన విద్యార్థిని (హాల్ టికెట్ నెంబర్ :2614244835) 1000 మార్కులకు గాను, 966 మార్కులు సాధించి (96.6%) మొదటి స్థానంలో నిలిచింది. ఫస్ట్ ఇయర్ లో ఎంపీసీ గ్రూప్ కు చెందిన పిల్లి . మేరీ వర్షిత (హాల్ టికెట్ నెంబర్ :2614147978) 422/470 మార్కులు సాధించి గ్రూప్ లో మొదటి స్థానం కైవసం చేసుకుంది. సీఈసీ గ్రూప్ లో దున్న. ఈశ్వర్ (హాల్ టికెట్ నెంబర్ :2614147991) 406/500 మార్కులు సాధించాడు. ఫస్ట్ ఇయర్ లో ఇంగ్లీష్ ఫస్ట్ పసల. బాల జెస్సికా 97/100 మార్కులు, తెలుగు లో మేరీ వర్షిత 100/100 మార్కులు, ఫిజిక్స్ లో 74/85 బాల జెస్సికా, కెమిస్ట్రీ లో మేరీ వర్షిత 81/85 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్ లో ఇంగ్లీష్ లో 85/100 చాట్ల. కిరణ్ కుమార్ 92/100 ,తెలుగులో ముగ్గురు 99 మార్కులు, మ్యాథ్స్ 2ఎ లో ఎ. హర్షిని , జి. సంధ్య 73/75 మార్కులు, 2బి లో వీరిద్దరికీ 65/75 మార్కులు పొందారు.

# ఘనంగా బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి గారి 78వ జయంతి

**– నెమళ్లూరు బుజ్జి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వక కార్యదర్శి.**

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 15, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : మునిరత్నం**

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గారి ఆదేశాలతో పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ నగర్ కూడలి నందు ఏప్రిల్ 15 బుధవారం మాజీ మంత్రివర్యులు స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గారి 78 వ జయంతిని నెమళ్లూరు బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెమళ్లూరు బుజ్జి మాట్లాడుతూ దివంగత గోపాల్ అన్న శ్రీ కాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపారని అందులో కొన్ని స్కిట్ కళాశాల తీసుకురావడం, 100 పడకల ఆసుపత్రిని నిర్మించడం, ప్రతి గ్రామానికి మంచినీటి ట్యాంకులు నిర్మించడం, ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయడం, ప్రతి చెరువుకు పూడిక తీయించడం, గ్రామ గ్రామానికి విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయడం, శాంతిభద్రతలు అదుపులో



ఉంచడం, శివం టు శివం రోడ్డు ను ప్రారంభించడం, టిడ్కో గృహ సముదాయానికి శంకుస్థాపన చేయడం ఇలాంటివి చెప్పుకుంటూ పోతే మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను గోపాల్ కృష్ణారెడ్డి గారు ముందుండి నడిపించారన్నారు. భౌతికంగా గోపాలన్న మన ముందు లేకపోయినా మన అందరి హృదయాలలో స్థిరస్థాయిగా ఎల్లప్పటికీ ఉండిపోతారని నెమళ్లూరు బుజ్జి తెలిపారు. అలాగే వారి వారసులు ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గారు కూడా తండ్రికి తగ్గ తనయులుగా వారి అడుగుజాడల్లో నడుస్తూ వారు ప్రారంభించిన స్కిట్ కళాశాలను పునరుద్దరించడం, తరచు జాబ్ మేళా ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, అలాగే టిడ్కో గృహ సముదాయాలను లబ్ధిదారులకు ఈరోజు అందించారు శివం టు శివం రోడ్డును కూడా త్వరలో అందుబాటులోకి తీసుకురాబోతున్నారు. ఇలా తండ్రి ఆశయాలను నెరవేర్చే కుమారుడుగా అభివృద్ధి బాటలో దూసుకుపోతున్నారన్నారు. గోపాల కృష్ణారెడ్డి తన సుధీర రాజకీయ ప్రయాణంలో నియోజకవర్గ ప్రజలతో విడదీయలేని అనుబంధం ఏర్పరచుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో గోపాల్ అన్న ఎల్లప్పుడు సజీవంగానే ఉంటారని నెమళ్లూరు బుజ్జి తెలిపారు. గోపాలకృష్ణా రెడ్డి జయంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు నెమళ్లూరు బుజ్జి, పూల శేఖర్, శివకుమార్, బాలయ్య, ఆకుల గురుమూర్తి, ఆకుల సునీత, నున్న అనూష, మహమ్మద్, తేజ, సులేమాన్, కోట చారి, హరి, శివ, మహమ్మద్ రఫీ, నాగమ్మ, నాగరాజు, సుబ్రహ్మణ్యం, వంశీకృష్ణ, బేగ్, కన్నయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**

జిల్లాలో'నీటి భద్రత– సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఇరిగేషన్ శాఖాధికారులను హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం 'నీటి భద్రత– సాగునీటి సంఘాల బాధ్యత' లో గ్రామాలలో చేపట్టవలసిన పనులకు సంబంధించి ప్రతిపాదనలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి అన్నమయ్య జిల్లాలో అమలు జరుగుతున్న 'జలధార' కార్యక్రమం రీతిలో జిల్లాలో భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు గ్రామాలలో నీటి వనరులలో మిగులు, లోటు నీటి నిల్వలపై చేపట్టవలసిన పనులకు సంబంధించి ప్రతిపాదనల గురించి కలెక్టర్ ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించగా ఏ ఒక్కరూ సరైన సమాధానం చెప్పలేకపోవడంతో కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కరువు పరిస్థితులు లేకుండా ఉండేలా నీటి పరిరక్షణ కోసం 'నీటి భద్రత– సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని, అటువంటి కార్యక్రమం అమలులో అధికారుల నిర్లక్ష్యం సహించరానిదన్నారు. జలధార కార్యక్రమం ద్వారా జిల్లాలోని గ్రామంలో నీటి సంరక్షణ పనులకు సంబంధించి సవివరమైన ప్రతిపాదనలను సాయంత్రం నాటికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఇరిగేషన్ శాఖాధికారులను ఆదేశించారు. వీటితో పాటు ఓ అండ్ ఎం పనులకు సంబంధించి ప్రతిపాదనలు కూడా వెంటనే సమర్పించాలన్నారు. డికెన్స్ ఫార్ములాపై అవగాహన లేని జలవనరుల శాఖ ఇంజినీర్లు: వర్షపు నీటి పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా గరిష్ట నీటి విడుదల అంచనా ను లెక్కించడానికి ఉపయోగించే 'డికెన్స్ ఫార్ములా ' గురించి జలవనరుల శాఖ ఇంజినీర్లను కలెక్టర్ ప్రశ్నించగా, ఒక్కరు కూడా సరైన సమాధానం చెప్పలేకపోయారు. చేసే పనిమీద సరైన అవగాహన లేకపోవడం సరైన పద్ధతి కాదని, చేసే పనిమీద పూర్తి అవగాహన కలిగి ఇచ్చిన లక్ష్యాలను నిర్దేశించిన





సమయంలోగా పూర్తిచేసేలా పనితీరును మెరుగుపరచుకోవాలని ఇంజినీర్లకు కలెక్టర్ హితవు పలికారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ దేవప్రకాష్, భూగర్భ జల శాఖ డిడి కోదండరావు, ఇరిగేషన్ శాఖ ఈఈలు, డిఈలు, ఏఈ లు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో సాంకేతికతను ఆయుధంగా మలచు కోవాలి

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**

నేర నియంత్రణలో సాంకేతికతను ఆయుధంగా మలచుకోవాలని ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ బుధవారం ఒక్క రోజు వర్క్ షాప్ ను ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయము లోని హచ్ .జె. దొర సమావేశ మందిరంలో నిర్వహించారు పోలీసు వ్యవస్థలో మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఎస్పీ పిలుపు నిచ్చారు. ఏలూరు జిల్లాలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు,రైటర్లు, ఈ–కాప్ కానిస్టేబుళ్లకు ఆధునిక సాంకేతికత, కొత్త చట్టాలు,రోడ్డు ప్రమాద బాధితుల సహాయం కోసం ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించారు. వర్క్ షాప్ లోని ప్రధానాంశాలు : రోడ్డు ప్రమాద బాధితులకు పీఎం. రహత్ ఽ గుడ్ సమారిటన్' యాక్ట్ ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని,ఆ పథకం ద్వారా రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్ లో అందే నగదు రహిత చికిత్స పై సిబ్బందికి అవగాహన





కల్పించారు.ఆధునిక సాంకేతికత నేర నియంత్రణ మిస్సింగ్ చైల్డ్ ఽ అన్–ఐడెంటిఫైడ్ డెడ్ బాడీస్, తప్పి పోయిన పిల్లలను గుర్తించడంలో మరియు గుర్తుతెలియని మృతదేహాల వివరా లను సేకరించడంలో అత్యాధునిక సాఫ్ట్ వేర్లను ఎలా వినియో గించలో శిక్షణ ఇచ్చా రు.నేరస్థుల పై నిఘా నేరాలు జరగకుండా ముందస్తుగా నిరోధిం చడానికి, నేరస్థుల కదలికలను సాంకేతికత ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ విషయాలను గురించి అన్ని పోలీస్ స్టేషన్ లు ఉన్న సిబ్బం దికి కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం, ఈ వర్క్ షాప్ లో భాగంగా ఎస్పీ గారు వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి కానిస్టేబుల్ సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించి, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ శ్రీ జయ శర్మ, ఏలూరు డీఎస్పీ శ్రీ డి. శ్రావణ్ కుమార్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బొజ్జల వారిది స్ఫూర్తివంతమైన దార్శనికత

**– యం.సుబ్బయ్య,గిరిజన సలహా మండలి సభ్యులు**

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 15, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : మునిరత్నం**

గడచిన ఆరు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుటుంబానిది ఆదర్శనీయమైన దార్శనికత అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య కొనియాడారు.

శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, దార్శనికతతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతిని పరుగులెత్తించిన విజనరీ లీడర్ సిబియన్ అనుంగు మిత్రుడు అయిన స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 78 పుట్టిన రోజు సందర్భంగా యం.సుబ్బయ్య ఆధ్వర్యంలో బుధవారం శ్రీకాళహస్తి పట్టణం,ఎనిమిదో వార్డు పరిధిలోని సాయిబాబా మందిరం వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పలువురు మహిళల చేతుల మీదుగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టడం జరిగింది. అనంతరం మహిళలకు చీరలు పంచి పెట్టి, వారి ఆశీస్సులు బొజ్జల కుటుంబ సభ్యులపై ఉండేలా చూడమని ప్రార్థించారు.స్వర్గీయ గోపాలకృష్ణా రెడ్డి సేవలను స్మరించుకుంటూ..... సంక్షేమానికి, అభివృద్ధికి సమప్రాధాన్యత ఇస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని,ఆయన వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న సుధీర్ రెడ్డి గారు కూడా ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ఆదర్శనీయమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్



డా. జి. దశరథాచారి,వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,గిరిజన సలహా మండలి సభ్యులు యం. సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, యూనిట్ ఇంచార్జి మందల రామ్మూర్తి, టి. యన్. టి. యు. సి. తిరుపతి పార్లమెంటు నాయకుడు వెంకటరమణ, ప్రభాకర్ మొదలియార్, సుబ్బు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా 60 మంది రక్తదానం

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 15, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 60 మంది రక్తదానం చేశారు.



అంబేద్కర్ యువజన సంఘం ఏర్పడి 25 సంవత్సరాలు సందర్భంగా నిర్వాహకులు ఇచ్చిన రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి మనిషి కోసం మనిషిగా నిలుద్దాం అని పిలుపుమేరకు 60 మంది రక్తదానం చేయడం చాలా శుభపరిణామని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అపారమని కొనియాడారు. దేశ స్వపరిపాలనకు ఆదర్శంగా నిలిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దూరదృష్టి గల నాయకుడని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో మంచి కార్యక్రమాలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని కమిటీ సభ్యులు తెలిపారు. రక్తదానం చేసిన వ్యక్తులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిరుపేదలకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు డాక్టర్ శంకర్, రాజా, సుధాకర్, శేఖర్, గణేష్,బాబి, సుభాష్, రాజేంద్ర,, మనోజ్, కుమార్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీకాళహస్తిలో ఘనంగా పులి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 15, గాయత్రి వార్తలు:**

శ్రీకాళహస్తి పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా వ్యవస్థాపకులు, రిటైర్డ్ ఆర్మీ మరియు అడ్వకేట్ అయిన పులి శ్రీకాంత్ యొక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగింది. ఈ వేడుకలకు హైకోర్టు అడ్వకేట్



రవికుమార్, ఎం.ఆర్ న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ మునిరత్నం, రిపోర్టర్ సాయి, ఉపేంద్ర, శ్రీను, బత్తిరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఆ సందర్భంలో పులి శ్రీకాంత్ కి దుస్సాలువా కప్పి, చిత్రపటాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పులి మస్తాన్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున తన జన్మదినం జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తానని, యువత సామాజిక సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అందరూ అనుసరించాలని సూచించారు. అలాగే హైకోర్టు అడ్వకేట్ కూనపాటి రవికుమార్ మాట్లాడుతూ పులి శ్రీకాంత్ ఆర్మీగా దేశానికి సేవ చేసి, ప్రస్తుతం సమాజ సేవలో కూడా ముందుండడం అభినందనీయమని అన్నారు. అదేవిదంగా ఎం.ఆర్ న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ మునిరత్నం మాట్లాడుతూ ఇలాంటి సేవా భావం ఉన్న వ్యక్తులు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.

# అమరులైన పోలీస్ కుటుంబాలకు అండగా జిల్లా యంత్రాంగం



**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**

పోలీస్ శాఖలో పనిచేస్తూ అకాల మరణం చెందిన సిబ్బంది కుటుంబాలకు అండగా నిలవడంలో ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ముందుంటుందని జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తెలియ చేశారు.

ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పశ్చిమ గోదావరి జిల్లా పోలీస్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ సొసైటీకి సంబంధించిన క్లెయిమ్ మొత్తాన్ని గతం లో భీమవరం డీఏఆర్ లో ఏఆర్ఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ మరణించిన ఐ.కే.డి.వి. ప్రసాద్ కుటుంబానికి రావలసిన చెక్కు ను అంద చేశారు.

జిల్లా పోలీస్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యునిగా ఉన్న ప్రసాద్ రావాల్సిన షేర్ అమౌంట్, త్రిఫ్ట్ డిపాజిట్ మొత్తాన్ని లెక్కించి చెక్కును ఆయన బార్య,కుమారునికి ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉంటూ మరణించిన లేదా పదవీ విరమణ పొందిన సిబ్బందికి అంద వలసిన ప్రయో జనాలను ఎటువంటి జాప్యం లేకుండా అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. బాధితులకు ఎల్లప్పుడూ పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కోఆపరేటివ్ సొసైటీ ప్రతినిధులు మరియు ఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యను పరిష్కరించి ఆర్థిక సాయం అందించినందుకు ప్రసాద్ కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియ చేశారు.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.